# Bhagavad Gita Quiz

## Arjuna Vishada Yogam

ప్రశ్న #1

మహాభారతం ఎన్ని పర్వాలు? ఏ పర్వములో భగవద్గీత  ఉంది?

జవాబు:

మహాభారతం 18పర్వాలు. భీష్మ పర్వం లో  ఉంది.

ప్రశ్న # 2

గీత లో మెదటి అధ్యాయం అర్జున విషాదయోగం. యోగం అంటే ఏమిటి?

జవాబు:

యోగం అంటే

1) ఉపాయం

2) జీవాత్మ , పరమాత్మ ల యెక్క ఐక్యమే యోగం  అని కూడ అంటారు

ప్రశ్న # 3

కృష్ణ భగవానుడు భగవద్గీత ని అర్జునుడికి బోధింస్తూన్నప్పుడు ఇంక ఎవరు విన్నారు?

జవాబు:

సంజయుడు, హనుమంతుడు.

ప్రశ్న # 4

గీత అనగా నేమి ?

జవాబు:

చతుర్విధ పురుషార్థములు ఎందు చెప్ప బడతాయో అది గీత.

ప్రశ్న# 5

వేదం , పురాణం ,కావ్యం అంటే అమిటి ?

జవాబు:

ధర్మ మూలం వేదం . ప్రభు సమ్మతం , అదే ధర్మం మిత్ర సమ్మతం అయితే పురాణం . కాంతా సమ్మతం అయితే కావ్యం.

ప్రశ్న# 6

మంగళ వాచకములు అనగా ఏవి ? అంటే ఏమి మంగళ శబ్దములతో కావ్యాలు , పురణాలు మొదలు పెట్టబడినవి ?

జవాబు:

జయ , శ్రీ , అథ , ఓం మంగళ వాచకాలు

ప్రశ్న# 7

శ్రీ రామ , శ్రీ క్రిష్ణ  పేర్లు  ఏ మహా ఋషులు వారికి పెట్టారు ?

జవాబు:

శ్రీ రామ అని వశిష్ఠ మహాముని శ్రీకృష్ణ అని గర్గ మహాముని పెట్టేటట్లు భగవంతుడు స్ఫురణ ఇచ్చారు

ప్రశ్న # 8

జ్ఞానము అంటే  ఎమిటి?

జవాబు:

అజ్ఞాన, అంధకారాలను పోగొట్టేది జ్ఞానం

ప్రశ్న # 9

నారయణుడు ఎన్ని ధర్మములు స్థాపించారు ?   అవి ఏమిటి?

జవాబు:

రెండు . ప్రవృత్తి, నివృత్తి

ప్రశ్న# 10

వృకోదర ఎవరు ? ఆ పేరు ఎందుకు వచ్చింది ?

జవాబు:

వృకోదరుడు అంటే భీముడు. కడుపు లోపల అగ్ని కలవాడు అని

ప్రశ్న# 11

భగవథ్ గీత ఏ సంధర్భం లో చెప్ప బడినది ?

జవాబు:

యుద్ధ భూమి లో చెప్పబడింది. కర్మ చెయ్యమని ప్రేరణ ఇవ్వడానికి. మమకారముతో కూడిన విషాదంలో ధర్మాన్ని కూడా అధర్మమని అనుకోని కర్మమార్గాన్ని విడిచిపెడుతున్న అర్జునకు జ్ఞాన ప్రచోదన చేసే సందర్భంలో భగవద్గిత చెప్పబడింది.

ప్రశ్న# 12

కృష్ణ భగవానుడు భగవద్గీత ని అర్జునుడీ  కే ఎందుకు చెప్పాడు ?
చెప్పడాని కారణం ఏమిటి?

జవాబు:

అర్జునుడు ప్రపన్నుడై శరణాగతి తో తన శ్రేయస్సు ఏంటో పరమాత్మ ని అడిగినందుకు. అలాగే అర్జునుడికి ఉన్న సుగుణాలు అనఘ మరియు అనసూయ.

ఈ గుణములే అర్జునుడిని బ్రహ్మవిద్య తెలుసుకోవడానికి అర్హుడిని చేసాయి. అన్నిటికంటే ముఖ్యం అతను కృష్ణ భగవానుడిని వదలకుండా పట్టుకోవడం.

ప్రశ్న # 13

కృష్ణ భగవానుడు భగవద్గీత ని ఎంత సమయం లో చెప్పాడు?
ఎలా చెప్పాడు?

జవాబు:

సామాన్య వేగంలో చదివితే 1.30నిమిషాలు.ఈ విషయం చెప్తూ గురువుగారు, సంభాషణ గా అయితే 20 నిమిషాలు పట్టి

ఉండచ్చు అన్నారు

ప్రశ్న# 14

గీత ని ఏ భాష లో చెప్పారు?

జవాబు:

దాన్నే మనకి వ్యాసులవారు ఛందోమయం గా  చెప్పారు

ప్రశ్న# 15

గీత రహస్యాన్ని మొదటి సారి ఎవరికి చెప్పాడు
కృష్ణపరమాత్ముడు?

జవాబు:

1) యుద్ధిష్టరుడు 2)భీముడు 3)అర్జునుడు 4) సంజయుడు
5)ఇతరులు

జవాబు:  మొదట  సూర్యుడికి, తర్వాత అర్జునుడికి చెప్పాడు.

ప్రశ్న # 16

కృష్ణభగవానుడి  గోవిందనామం గురించి వివరించండి?

జవాబు:

గోవులు అంటే భూమి, గోవులు అంటే ఇంద్రియములు కూడా వాటికి ప్రభువు గోవిందుడు. అలాగే గోవులు అంటే ఆవులు - కృష్ణావతారం లో ఇంద్రుడికి బుద్ధి వచ్చాక కృష్ణ పరమాత్మ కి స్వర్గాది లోకాల్లో ఉన్న కామధేనువులని తెచ్చి వాటికి కూడా నువ్వే ప్రభువు వి స్వామీ అని గోవింద పట్టాభిషేకం జరిపిస్తాడు అది గోవింద నామానికి లీలార్ధం పైన చెప్పింది పరమార్ధం (భగవంతుని అన్నీ నామాలకి లీలార్ధం పరమార్ధం ఉంటాయి). ఇంకో అర్ధం గోవులు అంటే కిరణాలు కూడా అందుకు ఆదిత్య నారాయణుడు గోవిందుడు.